గోవిందరావుపేట : ప్రచారంలో పాల్గొన్న గోవింద్‌నాయక్

వెంకటాపూర్ : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మంగపేట : పథకాలను వివరిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

సమష్టిగా పనిచేసి నాగజ్యోతిని గెలిపించాలి

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవింద్‌నాయక్
- ఊరూరా జోరందుకున్న ప్రచారం
- ప్రజలను కలిసి.. ఓట్లు అభ్యర్థిస్తున్న శ్రేణులు

గోవిందరావుపేట, నవంబర్ 7 : సమష్టిగా పనిచేసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవింద్‌నాయక్ అన్నారు. గోవిందరావుపేటలో గ్రామ శాఖ అధ్యక్షుడు అకినేపల్లి రమేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. మళ్లీ కేసీఆర్ సీఎం కావడం ఖాయమన్నారు. గ్రామాల్లో బీఆర్ఎస్‌కు అనూహ్య స్పందన వస్తున్నదని, నాగజ్యోతికి తామంతా ఓట్లు వేసి గెలిపిస్తామని ప్రజలు ముందుకు వస్తున్నారని తెలిపారు. అలాగే చల్వాయిలో జరిగిన ప్రచారంలో ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షుడు సూరపనేని సాయికుమార్, పస్రాలో జరిగిన ప్రచారంలో ఎంపీటీసీ స్వరూపతో పాటు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమాల్లో నాయకులు నర్సింహనాయక్, పూర్ణచందర్, దర్శనాల సంజీవ, అల్లంనేని హన్మంతరావు, రామారావు, సంజీవ, శ్యామల సమ్మిరెడ్డి, కొమిటి సమ్మిరెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ములుగులో..

ములుగు రూరల్ : జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టో మినీ పోస్టర్లను అందించి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతిని ప్రజలు ఆదరించి అసెంబ్లీకి పంపించాలని కోరారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్సే అన్నారు. నియోజకవర్గంలో సైతం నాగజ్యోతిని గెలిపిస్తే అభివృద్ధికి పట్టం కట్టినట్లవుతుందని పేర్కొన్నారు. పట్టణ అధ్యక్షుడు చెన్న విజయ్‌కుమార్, నాయకులు మేర్గు సంతోష్, సత్యం, గరిగె రఘు, దూడబోయిన శ్రీనివాస్, అనుముల సురేశ్, ఖాసీం, అరుణ్, రాజు, సోషల్ మీడియా ఇన్‌చార్జి నాజర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపూర్‌లో..

వెంకటాపూర్ : మండలంలోని నల్లగుంటలో సర్పంచ్ మండల సుచరితాశ్రీధర్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జిలు మాడుగుల రమేశ్, గోపాల్‌రావు, సాదా యాదగిరి మంగళవారం ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి భారీ మెజార్టీతో గెలువాలని కృష్ణాలయంలో పూజలు చేసి, ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కేశవాపూర్‌లో యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి గోవింద్ రాజుకుమార్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేపట్టగా జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కోగిల మహేశ్ పాల్గొన్నారు. వెంకటాపూర్‌లో సర్పంచ్ మెడబోయిన్ అశోక్, ఎంపీపీ బుర్ర రజితాసమ్మయ్య, ఎంపీటీసీ పోశాల అనితా వీరమల్లు, నర్సాపూర్, సింగరగుంటపల్లి, ఇంచెంచెరువు పల్లి గ్రామాల్లో నర్సాపూర్ క్లస్టర్ ఇన్‌చార్జి ఆకిరెడ్డి వెంకట రామ్మోహన్‌రావు, రామంజాపూర్‌లో ఎన్నికల ఇన్‌చార్జి కూరెళ్ల రామాచారి, వెల్తుర్లపల్లిలో సర్పంచ్ జగన్మోహన్‌రావు ఇంటింటా ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతిని గెలిపించాలని కోరారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామ కమిటీల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, 100 ఓట్ల, బూత్ ఇన్‌చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

మంగపేటలో..

మంగపేట : మండలంలోని వివిధ క్లస్టర్లలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతున్నది. మల్లూరు, తిమ్మంపేట, రాజుపేట, అకినేపల్లిమల్లారం, బోరునర్సాపురం, కమలాపురం, సంగంపల్లి గ్రామాల్లో మంగళవారం బీఆర్ఎస్ క్లస్టర్ ఇన్‌చార్జిలు, గ్రామ కమిటీల ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. ములుగు ఎమ్మెల్యేగా బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ, మల్లూరు ఆలయ చైర్మన్ నూతిలకంటి ముకుందం, రైతు సేవా సహకార సంఘాల డైరెక్టర్లు సిద్దంశెట్టి లక్ష్మణ్‌రావు, నర్రా శ్రీధర్, కోరెం సంతోష్, సోయం ఈశ్వర్, ఎగ్గడి అర్జున్, తుక్కాని శ్రీనివాస్, రమణ, సాంబశివరావు, మండల సోషల్ మీడియా ఇన్‌చార్జి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

ములుగు రూరల్ : ములుగులో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బీఆర్ఎస్‌లోకి భారీగా వలసలు

పలు గ్రామాల నుంచి చేరిన కాంగ్రెస్ కార్యకర్తలు

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న సాంబారి సమ్మారావు

వెంకటాపూర్, నవంబర్ 7 : ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్‌లో చేరికలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. మండలంలోని ఎల్లారెడ్డిపల్లి నుంచి సర్పంచ్ చింతిరెడ్డి శ్రీరంజనీ ప్రసాద్‌రెడ్డి నేతృత్వంలో మండలాధ్యక్షుడు లింగాల రమణారెడ్డి, జడ్పీటీసీ గై రుద్రమదేవి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌కు చెందిన 30 మంది ముఖ్య నాయకులు, భూర్గుపేట నుంచి మరో 50 మంది బీఆర్ఎస్‌లో చేరారు. వారికి మండల ఎన్నికల ఇన్‌చార్జి సాంబారి సమ్మారావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సమ్మారావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని, వారిని పార్టీ కాపాడుకుంటుందని హామీ ఇచ్చారు. రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ ఒక ప్రణాళికతో అభివృద్ధి చేస్తున్నారని, చరిత్రలో నిలిచిపోయేలా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో దొంగల హడావుడి ఎక్కువైందని, వారికి ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. ఎన్నికల రాగానే కాంగ్రెస్ పార్టీ గ్యారంటీలంటూ మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మోసం చేయాలని చూస్తున్నదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆదరించి బడే నాగజ్యోతిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సమ్మారావు కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ మెడబోయిన అశోక్, ఎంపీటీసీ పోశాల అనితావీరమల్లు, నాయకులు భాషవేణి పోశాలు, భాషవేణి జ్ఞానేందర్, వీరగాని సాంబయ్య, కో ఆప్షన్ సభ్యుడు జహీర్‌పాషా, ఆత్మ డైరెక్టర్ చీకుర్తి మధు, శ్రీనివాస్, సదయ్య, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

తాడ్వాయిలో..

తాడ్వాయి : రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి బీఆర్ఎస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే ఆ పార్టీని గెలిపిస్తాయని గ్రామ కమిటీ అధ్యక్షుడు పాయం సమ్మయ్య, సీనియర్ నాయకులు ముక్తి రామారావు, అరెం కృష్ణ అన్నారు. మండలంలోని పంబాపురంలో సోమవారం రాత్రి ఇంటింటా ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ యూత్ నాయకులు మోహన్‌రావు, నర్సింగరావు, రాజు, వంశీ, నాగరాజుతో పాటు పలువురు కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాలకు మేలు జరిగేలా కేసీఆర్ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. కర్ణాటకలో కాంగ్రెస్ మాటలు నమ్మి గోసపడుతున్నారని, నాగజ్యోతికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మీనారాయణ, వినోద్, బాబురావు, కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

పార్టీలో చేరిన వారితో బీఆర్ఎస్ నాయకులు

ఎన్నికల విధుల్లో నిబంధనలు పాటించాలి

- అవకతవకలకు తావివ్వొద్దు
- సమన్వయంతో పనిచేయాలి
- అధికారులతో కలెక్టర్ ఇలా త్రిపాఠి

ములుగు టౌన్, నవంబర్ 7 : జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు నిబంధనలు పాటించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఎన్నికల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఎలాంటి అవకతవకలకు తావివ్వకుండా సెక్టార్, రూట్ అధికారులు, పోలీసులు కీలక పాత్ర పోషించాలన్నారు. అందుకు కావాల్సిన మౌలిక సదుపాయాలు సమకూర్చుకోవాలన్నారు. పోలింగ్‌కు ఒక రోజు ముందు పోలింగ్ సామగ్రి తీసుకున్న తర్వాత కేంద్రంలో కావాల్సిన ఏర్పాట్లు చేసుకొని సిద్ధంగా ఉండాలన్నారు. అసెంబ్లీ సాధారణ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో 13 రకాల అత్యవసర సేవల రంగాలకు చెందిన సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ అవకాశం కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే విధుల్లో ఉన్న సిబ్బంది, అత్యవసర సర్వీసులకు చెందిన వారికి ఫారం-12 అందించారని కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో ఎన్నికల విభాగం అధికారులు, పోలీస్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులు, వృద్ధులు ఆదర్శంగా నిలవాలి

మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

ములుగు టౌన్ : దివ్యాంగులు, వృద్ధులు ఓటు హక్కును వినియోగించుకొని మిగతా ఓటర్లకు ఆదర్శంగా నిలవాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి కోరారు. పోలింగ్ స్టేషన్ వరకు వెళ్లలేని దివ్యాంగులు, 80 ఏళ్ల వయసు పైబడిన వృద్ధుల కోసం ఎన్నికల కమిషన్ ఇంటి వద్దే ఓటు వేసే అవకాశాన్ని కల్పించిందన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో అసెంబ్లీ ఎన్నికలు, స్వీప్ కార్యక్రమంలో భాగంగా దివ్యాంగులు, వృద్ధులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటి నుంచే ఓటు వేయాలనుకున్నవారు 12డీ ఫారం నింపాలని తెలిపారు. అందుకు ప్రభుత్వ అధికారులు, బీఎల్వోలు సహకరిస్తారని తెలిపారు. ఓటర్లంతా తప్పక ఓటు హక్కు వినియోగించుకునేలా అన్ని సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును బాధ్యతగా వేయాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద వృద్ధులు, దివ్యాంగుల కోసం తాము అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, ఎటువంటి అసౌకర్యం లేకుండా ఓటు హక్కు వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ప్రేమలత, డీపీవో వెంకయ్య, సీడీపీవో స్వాతి తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయాలి

ములుగు ఎస్పీ గౌష్ ఆలం

ములుగు, నవంబర్ 7 (నమస్తే తెలంగాణ) : అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో పోలీస్ శాఖ పాత్ర కీలకమైందని, ఇతర శాఖల అధికారులతో సమన్వయంతో పనిచేయాలని ఎస్పీ గౌష్ ఆలం అన్నారు. మంగళవారం ఎస్పీ తన కార్యాలయంలో పోలీస్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎన్నికల నామినేషన్ ప్రక్రియ జరుగుతున్నందున అందుకు తగిన రీతిన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. మావోయిస్టు ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో పోలీస్ అధికారులు సీఆర్పీఎఫ్ బలగాలతో పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. చట్టానికి లోబడి శాంతియుతంగా ఎన్నికల ప్రక్రియను నిర్వహించేందుకు ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు పోలీస్ శాఖకు సహకరించాలని సూచించారు. సమావేశంలో ఓఎస్డీ అశోక్‌కుమార్, ఏఎస్పీ సంకీర్త్, అదనపు ఎస్పీ సదానందం, డీఎస్పీ రవీందర్, సీఐలు రంజిత్‌కుమార్, రాజు, శంకర్, కిరణ్, ఎస్సైలు వెంకటేశ్వర్, రాజు, ఓంకార్‌యాదవ్, షేక్‌మస్తాన్, కృష్ణప్రసాద్, రవి, తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ అధికారులతో మాట్లాడుతున్న ఎస్పీ గౌష్ ఆలం